దండిగా నిధులున్నా.. బాధితులకు సాయం సున్నా!

- రాష్ట్రం వద్ద రూ.1345 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు
- బాధితులకు తక్షణ సాయం అందించని ప్రభుత్వం
- ఆ నిధులను వాడుకోవాలని కేంద్రం సూచన
- యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించక ఆగిన 208 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ముంచెత్తిన వరదల కారణంగా లక్షలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. తినడానికి తిండిలేక, నిలువ నీడ లేక బాధితులు అల్లాడిపోతున్నారు. వారికి తక్షణ సాయం అందించాల్సిన ప్రభుత్వం చేష్ట లుడిగి చూస్తుండిపోయింది. పరిహారం ప్రకటనలకే తప్ప ఆచరణలో కనిపిం చడం లేదు. కేంద్రాన్ని సాయం అడుగు తున్నామని, రాగానే అందిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని కేంద్రం బట్టబయలు చేసింది. కేంద్ర ప్రభుత్వా నికి చెందిన విపత్తు సహాయ నిధి నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రూ.1,345 కోట్లు ఉన్నాయని కేంద్ర హోం శాఖ బుధవారం వెల్లడించింది. 2024-25లో సంభవించే విపత్తు సహాయ చర్యలకు ఆ నిధులు వాడుకోవాలంటూ కేంద్ర హోంశాఖ (జా తీయ విపత్తు నిర్వహణా విభాగం) డైరె క్టర్ ఆశిష్‌గవాయ్ సూచించారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారికి బుధ వారం లేఖ రాశారు. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నాటికి రాష్ట్ర ఖజానాలో రూ.1,345.15 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ పేర్కొన్నట్టు లేఖలో తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో మరో రూ.208.40 కోట్లు కేంద్రం నుంచి విడుదల కావాల్సి ఉన్నదని, అయితే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యుటిలై జేషన్ సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం సమ ర్పించకపోవడంతో వాటిని ఆపాల్సి వచ్చిందని వివరించారు. వెంటనే సర్టిఫి కెట్లు సమర్పిస్తే రూ.208 కోట్లు విడుదల చేస్తామని స్పష్టంచేశారు. ఈ లేఖ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై బాధితులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఖజా నాలో రూ.1,345 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నా, బాధితులకు తక్షణ సాయం అందించేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తు న్నారు. వరద బాధితులకు కుటుంబానికి కొంత నగదు, నిత్యవసరాల కిట్లు పంపిణీ చేస్తే ఉపశమనం కలిగేది కదా అని వాపోతున్నారు. పైగా బీఆర్ఎస్ నేతలు నిత్యావసరాల కిట్లు అందిస్తుంటే దాడిచేశారంటూ మండిపడుతున్నారు.

ఆదుకోవడంలో విఫలం: హరీశ్‌రావు

ఎస్డీఆర్ఎఫ్ నిధులను వినియోగించి వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న దని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిప డ్డారు. విపత్తు నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కేంద్ర హోం శాఖ లేఖతో బట్టబయలైందని విమర్శించారు. ప్రభుత్వ ఖాతాలో రూ.1,345.15 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నా వినియోగించ కుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. వరద ప్రభావంపై ఇప్పటివ రకు కేంద్రానికి నివేదిక ఇవ్వకపోవడం దేనికి సంకేతమని నిలదీశారు.

ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త :సజ్జనార్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ) : ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులకు డిస్కౌంట్ ఆఫర్ ప్రక టించింది. ఈ రూట్ బస్సుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులకు టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు. రాజధాని ఏసీ, సూపర్‌లగ్జరీ బస్సుల్లో ప్రయాణంపై డిస్కౌంట్ ఆఫర్ వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సజ్జనార్ కోరారు. అడ్వాన్స్‌డ్ టికెట్ రిజర్వేషన్ కోసం tgsrtc.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సినిమా మూడ్‌లో సీఎం.. నిండా మునిగిన ఖమ్మం!

- శనివారం రాత్రే రాష్ట్రానికి భారీవర్ష సూచన
- ఆదివారం ఉదయం నుంచే జిల్లాల్లో కుంభవృష్టి
- పర్యవేక్షణను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి
- బాలకృష్ణ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు తయారు
- లైవ్ టెలికాస్ట్‌పై నిర్వాహకులు, సావీ మీడియా గొడవ
- చంద్రబాబూ రాకపోవడంతో ఫంక్షన్‌కు దూరం

భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి



YouTube

Hon'ble CM Sri.A.Revanth Reddy will participate in Sri Nandamuri Bal...
Hon'ble Chief Minister Sri.A.Revanth Redd...
youtube.com

Dear Sir/Madam,
Hon'ble Chief Minister Sri.A.Revanth Reddy will participate in **Sri Nandamuri Balakrishna's Golden Jubliee Celebrations by Telugu Film Industry** at HICC,Hyderabad today i.e.01.09.2024. Live Signal will be available from 07:30PM please download

Frequency : D/L 4168.25 MHz, S/R 2.8 MSPS, MPEG 4, DVBS2 Satellite GSAT - 16, 55 (East)

I&PR Dept,Telangana
YouTube Live Link
https://youtube.com/live/ZNH-vDoKLIo

బాలకృష్ణ కార్యక్రమానికి సీఎం వెళ్లనున్నట్టు మీడియాకు సీఎంవో నుంచి వచ్చిన మెసేజ్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలం గాణ): 'వర్షాలు, వరదల నేపథ్యంలో మూడు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా పనిచే స్తున్నా' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన దంతా అబద్ధమేనా? కుంభవృష్టితో చిగురు టాకులా వణుకుతున్న జిల్లాలపై సమీక్షించా ల్సిందిపోయి ఆయన సినిమా ఫంక్షన్‌పై దృష్టి పెట్టారా? ఫలితంగా ఖమ్మం ఎన్నడూ లేనంత జలవిలయంలో కూరుకుపోయిందా? ప్రభుత్వం నుంచి సకాలంలో స్పందన లేకపో వటమే విపత్తు తీవ్రతకు కారణమా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే అంటున్నాయి. రాష్ట్రానికి భారీ వర్షాల ముప్పు ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరించినా పట్టించుకోలే దని.. ఆదివారం ఉదయం నుంచి రాష్ట్రవ్యా ప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నా.. సూర్యా పేట, మహబూబాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో కుంభవృష్టి కురుస్తున్నా.. రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విమర్శలు విని పిస్తున్నాయి.

సీఎం వస్తున్నారంటూ లైవ్ లింక్

బాలకృష్ణ సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో సినీ ప్రము ఖులు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిం దిగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆ కార్యక్రమానికి ఆదివారం రాత్రి 7.30 గంటల తర్వాత హాజరయ్యేందుకు రేవంత్ సిద్ధమయ్యారు. కార్యక్రమానికి తెలంగాణ సీఎం హాజరవుతున్నట్టు నిర్వాహకులకు సమాచారం కూడా అందింది. సీఎం కార్యక్ర మాలను లైవ్ టెలికాస్ట్ చేసే సావీ (ఎస్ఏవీవై) మీడియా ఒక లైవ్ లింక్‌ను సాయంత్రం 5:18 గంటలకు సీఎంవో అధికారిక గ్రూప్‌లో వేసింది. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 7.30 గంటలకు బాలకృష్ణకు సంబంధించిన కార్యక్రమానికి హాజరవుతారని అందులో పేర్కొన్నారు. ఈ యూట్యూబ్ చానల్ సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితులదనే ప్రచారం ఉన్నది. అంతేకాదు.. ఎస్ఏవీవై మీడియాకు చెందిన ప్రతినిధులు సీఎం ప్రసం గాన్ని లైవ్ టెలికాస్ట్ చేయటం కోసం ఈవెంట్ జరుగుతున్న ప్రాంతానికి కూడా వెళ్లినట్టు తెలి సింది. అయితే.. అది సినిమా ఫంక్షన్ కావ టంతో ఈవెంట్‌కు సంబంధించిన ప్రసార హక్కులను ఓ కంపెనీకి అమ్మేశామని, కాబట్టి లైవ్ టెలికాస్ట్ కుదరదని నిర్వాహకులు అభ్యం తర పెట్టినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో మాటామాటా పెరిగి, అక్కడున్న బౌన్సర్లు ఎస్ఏవీవై మీడియా ప్రతినిధులను బయటి తోసేశారని ప్రచారం జరుగుతున్నది. బౌన్సర్ల దాడిలో ఒకరిద్దరు గాయాలతో దవా ఖానలో కూడా చేరాల్సి వచ్చిందట. ఏకంగా సీఎం సన్నిహితులకే చెందిన మీడియా సిబ్బం దిపై దాడి జరగటంతో సంబంధీకులు ఆ విష యాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మన రాష్ట్రంలో మనం అధికారంలో ఉండగా మనల్ని ఎలా కొడతారని ఆవేదన వ్యక్తం చేసి నట్టు సమాచారం. దీంతో సీఎం పునరాలోచ నలో పడి వెళ్లేందుకు సిద్ధమైన వ్యక్తి కాస్తా.. ఆగిపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు కూడా హాజరు కావాల్సి ఉన్నది. అయితే ఏపీలో భారీ వర్షాలు, విజయవాడలో వరదల కారణంగా ఆయన తన పర్యటన రద్దు చేసు కున్నారు. దీంతో 'బాబుగారు రావటం లేదు కదా నేను వస్తే బాగుండదు' అని చెప్పి రేవంత్ కార్యక్రమానికి గైర్హాజరయ్యారట.

నిద్రాహారాలు మాని.. శుద్ధ అబద్ధం!

నిజానికి రాష్ట్రానికి భారీ వర్షాల ముప్పు ఉన్నదని శనివారమే వాతావరణశాఖ నుంచి ప్రభుత్వానికి హెచ్చరికలు అందాయి. ఆది వారం ఉదయం నుంచే కుంభవృష్టి ప్రారం భమైంది. మధ్యాహ్నానికే వరదలు మొదలై సాయంత్రానికి పరిస్థితి అదుపు తప్పింది. కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఇవేమీ పట్ట నట్టు సాయంత్రం సినిమా కార్యక్రమానికి హాజరయ్యేందుకు సిద్ధమయ్యారంటూ నెటి జన్లు మండిపడుతున్నారు. ఒకవేళ రేవంత్ రెడ్డి చెప్తున్నట్టు.. శనివారం రాత్రి నుంచే కంటిమీద కునుకు లేకుండా గడుపుతుంటే.. సహాయ చర్యలపై ఒక్క సమీక్ష గానీ, టెలికా న్ఫరెన్స్ గానీ ఎందుకు జరగలేదన్న ప్రశ్న వినిపిస్తున్నది. సీఎం వరద సమీక్షల్లో ఉంటే బాలకృష్ణ సినిమా కార్యక్రమానికి హాజరు కానున్నట్టు ప్రభుత్వం అధికారిక మీడియా లింక్ ఎలా విడుదల చేస్తుందని, సదరు మీడియా ప్రతినిధులు ఏకంగా 'లైవ్' ఇచ్చేం దుకు ఎలా వెళ్తారని ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. ఒకవేళ ఆదివారం ఉదయం గానీ, మధ్యాహ్నం గానీ బాలకృష్ణ కార్యక్ర మానికి హాజరును రద్దు చేసి ఉంటే సాయంత్రం 5.18 గంటలకు లైవ్ లింక్ పడేది కాదన్నది వారి వాదన. ఒకవేళ పొర బాటు జరిగిందని భావించినా.. 'సీఎం పర్య టన రద్దయ్యింది' అని సీఎంవో అధికారిక గ్రూప్‌లో అయినా సమాచారం ఇచ్చేవారని చెప్తున్నారు. పోనీ నిర్వాహకులకైనా సమా చారం అందేదని అంటున్నారు. కానీ ఇవేమీ జరగలేదంటే.. కచ్చితంగా సినిమా కార్యక్ర మానికి హాజరు కావాలని సీఎం నిర్ణయించు కున్నారని అర్థమవుతుందని నొక్కిచెప్తు న్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే.. మూడు రోజులు నిద్రాహారాలు లేకుండా గడిపానని, నిరంతరం సమీక్షించానని చెప్పడం శుద్ధ అబద్ధమని నెటిజన్లు మండిపడుతున్నారు. పైగా ఆదివారం సీఎం ఇంటి నుంచి బయ టికే వెళ్లలేదని, కనీసం ఉన్నతాధికారులను పిలిపించుకొని సమీక్షించిన దాఖలాలు కని పించలేదని రాజకీయ వర్గాలు చెప్తున్నాయి. దీన్ని బట్టి సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం వహిం చటం వల్లే ఖమ్మం మునిగిందని తీవ్రంగా చర్చ జరుగుతున్నది. దానిని కప్పి పుచ్చుకో వడానికే తూతూమంత్రంగా పరామర్శలకు వెళ్లారని, అయినా వైఫల్యంపై విమర్శలు తగ్గ కపోవడంతో బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేశారని అంటున్నారు.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు పునరుద్ధరణ : భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ) : వర్షాలు, వరదల నేప థ్యంలో యుద్ధ ప్రాతి పదికన విద్యుత్తు పున రుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. బుధవారం సచివాల యంలో విద్యుత్తుశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా డిస్కం సీఎండీల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమీక్షలో ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, ఓఎస్డీ సురేం దర్‌రెడ్డి, సింగరేణి సంస్థ సీఎండీ బల రాంనాయక్ పాల్గొన్నారు.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి: శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 4(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వరద ప్రమాదాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకం 8 లోక్‌సభ స్థానాలిచ్చి బీజేపీకి ప్రాణం పోశారని, ఇప్పుడు ప్రజలు ఆపదలో ఉన్నందున వారిని ఆదుకోవాలని కోరారు. వర్షాలకు 14 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోగా, దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంట, ఆస్తుల నష్టం సంభవించిందని మంత్రి తెలిపారు. వరదల వల్ల రూ.5,500 కోట్ల నష్టం జరుగగా, తక్షణ సాయంగా కేంద్రం రూ.2,000 కోట్లు విడుదల చేయా లని కోరారు.

తల్లుల దీవెనలతోనే బయటపడ్డాం: సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్ 4(నమస్తే తెలంగాణ): సమ్మక్క సారలమ్మ దీవెనల తోనే ప్రజలంతా సుర క్షితంగా బయటపడ్డా రని, గ్రామాల వైపు సుడిగాలి మళ్లితే పెను విధ్వంసం జరిగేదని రాష్ట్ర మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తంచే శారు. ములుగు అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలడంపై పీసీసీఎఫ్, డీఎఫ్‌వో, స్థానిక అటవీ అధికారులతో బుధవారం సచివాల యంలో సమీక్షించారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ తీసుకోవాలని, తిరిగి చెట్లు పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభు త్వానికి సీతక్క విజ్ఞప్తి చేశారు.

రెండు కేంద్ర బృందాలతో ఏరియల్ సర్వే

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (న మస్తే తెలంగాణ): రాష్ట్రంలో రెండు కేంద్ర బృందాలు త్వరలో పర్యటించి ఏరియల్ సర్వే చేస్తాయని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం ఆయన అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడారు. ఖమ్మం, హైదరాబాద్, మహబూబా బాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో ఆస్తి, ప్రాణనష్టం జర గడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. నష్టం వివరాలను ఎప్పటికప్పుడు కేంద్రానికి వివరిస్తు న్నామని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నేరుగా సహాయ సహకారాలు అంది స్తున్నారని చెప్పారు. బీజేపీ నాయ కులు, శ్రేణులు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నివేదిక ఆధా రంగా కేంద్రం తగిన సాయం అంది స్తుందని వెల్లడించారు.

ముంచుకొస్తున్న వానముప్పు

- నేడు వాయవ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం
- ఈ నెల 8 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): వర్షబీభత్సం నుంచి తెలుగు రాష్ట్రాలు తేరుకోకముందే మరో సారి భారీ వర్షాలని వాతావరణ శాఖ చేసిన ప్రకటనతో ప్రజలు బెంబేలెత్తుతు న్నారు. గురువారం వాయువ్య బంగా ళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవ కాశం ఉందని, రాబోయే ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు కొన్ని జిల్లాలకు ఆరెంజ్, మరి కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో అత్యధి కంగా సిద్దిపేట జిల్లా కోహెడలో 22.3 సెం.మీ వర్షపాతం నమోదయిందని టీజీడీపీఎస్ వివరించింది.

ఏపీకి మళ్లీ హెచ్చరికలు

వాతావరణ శాఖ ఏపీకి మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. కోస్తాంధ్ర, యానాం పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, రాగల 24 గంటల్లో వాయవ్య బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవ కాశం ఉందని విశాఖ వాతావరణశాఖ కేంద్రం ప్రకటించింది. దీని ప్రభావంతో ఏపీలో గురువారం నుంచి 8వతేదీ వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

పరిపాలనపై సీఎం రేవంత్‌కు బోధించండి

బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ హితవు

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): బాధ్యతాయుతమైన పరి పాలకుడు ఎలా ఉంటాడో సీఎం రేవం త్‌రెడ్డికి నేర్పాలని బీఆర్ఎస్ పార్టీ నేత దాసోజు శ్రవణ్‌కుమార్ సూచించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆ ర్‌పై కాంగ్రెస్ విషప్రచారం మానుకోవా లని బుధవారం ఆయన ఎక్స్ వేదికగా హితవుపలికారు. ప్రతిపక్ష నేత కనబడు టలేదని మెట్రో పిల్లర్‌పై కేసీఆర్ పోస్టర్ అతికించడంపై దాసోజు ఫైర్ అయ్యారు. నీచమైన, దారుణమైన ప్రయత్నానికి తెలంగాణ సీఎంవో ఒడిగట్టిందని విమ ర్శించారు. కేసీఆర్‌పై కన్నా వరద సహా యక చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కు వ శ్రద్ధ పెట్టాలి కదా? అని ప్రశ్నించారు.

శరవేగంగా రైల్వేట్రాక్‌ల పునరుద్ధరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలం గాణ) : భారీ వర్షాలతో వరంగల్-విజయ వాడ మార్గంలోని ఇంటికన్నె-కేసముద్రం, తాడ్లపూసపల్లి-మహబూబాబాద్ స్టేషన్ల మధ్య 15 ప్రాంతాల్లో రైల్వే ట్రాకులు దెబ్బ తిన్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. తాడ్లపూ సపల్లి-మహబూబాబాద్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్, ఇంటికన్నె-కేసముద్రం మధ్యలో సింగిల్‌లైన్ పునరుద్ధరించినట్టు చెప్పారు. ఈ ట్రాక్‌పై బుధవారం మధ్యాహ్నం గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నడిపిం చినట్టు వెల్లడించారు. అలాగే వరంగల్-మ హబూబాబాద్ మధ్య దెబ్బతిన్న రైల్వేట్రాక్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సికింద్రాబాద్-విజయవాడ మధ్య నిలిచిపో యిన రైళ్లను యథావిధిగా నడిపించాలన్న లక్ష్యంతో పనులు కొనసాగుతన్నట్టు అధికా రులు తెలిపారు. కాగా, సికింద్రాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు రైళ్లను సౌత్ సెంట్రల్ రైల్వే రద్దు చేసింది. సికింద్రాబాద్-దర్భంగా స్టేషన్ల మధ్య ఈ నెల 10 నుంచి 17 వరకు రైళ్ల రద్దు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. గుంతకల్-చిక్‌జాజూర్ స్టేషన్ల మధ్య మరో 2 రైళ్లను ఈ నెల 8 నుంచి అక్టోబర్ 6 వరకు రద్దుచేసినట్టు వెల్లడించారు. మరోవైపు, అహ్మదాబాద్-తిరుచిరాపల్లి, ఓఖా-మధురై రైల్వేస్టేషన్ల మధ్య 4 ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

- 'వరద' సాయానికి 'కొవిడ్' సర్టిఫికెట్!



ANUMULA REVANTH REDDY
CHIEF MINISTER

HYDERABAD
Date : 04/09/2024

[redacted]

Your benevolence in extending helping hand by generous contribution to CM Relief Fund for fighting the Covid-19, is highly appreciated.

I express gratitude on my behalf and the people of Telangana for your generosity in this hour of need.

With Warm Regards,

[redacted]

(ANUMULA REVANTH REDDY)

వరద బాధితులకు కొందరు దాతలు సీఎం సహాయ నిధికి తోచిన సహాయాన్ని పంపించారు. అయితే వారిని అభినందిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చిన సర్టిఫికెట్‌ను చూసి దాతలు అవాక్కయ్యారు. 'వరద' బాధితులకు సహాయం చేస్తే.. 'కొవిడ్-19'పై పోరాటానికి సాయం అందించినట్టు ప్రభుత్వం నుంచి అభినందన పత్రం అందింది. ఈ సర్టిఫికెట్లను కొందరు సోషల్ మీడియాలో పెట్టడంతో ఆ పోస్టులు వైరల్ అయ్యాయి. – హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ)

పొంగులేటికి నిరసన సెగ

- వరదలు తగ్గిన నాలుగు రోజులకొస్తారా? అని నిలదీత
- సొంత నియోజకవర్గంలోనే ఎదురైన వ్యతిరేకత
- న్యాయం చేసే వరకు కారును కదలనివ్వమని పట్టు
- కాలనీలోకి వెళ్లకుండానే వెనుదిరిగిన మంత్రి
- ఆపదలో రాలేదు.. ఇప్పుడెందుకు వస్తున్నారు?
- అధికారులను అడ్డుకున్న మధిర మున్సిపల్ కాలనీవాసులు

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రామన్నపేటలో తమ వరద సమస్యలను మంత్రి పొంగులేటికి వివరిస్తున్న కాలనీవాసులు

ఖమ్మం రూరల్/మధిర, సెప్టెంబర్ 4: ఖమ్మం జిల్లాలోని మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో బుధవారం పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చుక్కె దురైంది. సాక్షాత్తూ సొంత నియోజకవర్గం లోనే నిరసన సెగ తగిలింది. 'వరద తగ్గి నాలుగు రోజులయ్యాక ఇప్పుడొస్తారా?' అంటూ నిలదీశారు. సత్వరమే తమకు సాయం అందించాలని డిమాండ్ చేశారు. మున్నేరు వరద ముంపునకు ప్రభావితమైన రామన్నపేట, దానవాయిగూడెం, తీర్థాల గ్రామాల్లో మంత్రి పొంగులేటి బుధవారం పర్యటించారు. తొలుత రామన్నపేట కాలనీకి మంత్రి కాన్వాయ్ రావడంతో స్థానికులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి కనీసం జీపు దిగకుండానే వెళ్లిపో యారని, కనీసం తమ బాధలు చూడలేదని విమర్శించారు. ప్రాణాలు అరచేత పట్టుకొని కట్టుబట్టలతో తాము బయట పడితే.. దర్జాగా జీపులో చేతులూపుకుంటూ వెళ్లిపోయారని దుయ్యబట్టారు. నాలుగురోజులయ్యాక మీరు వచ్చి కూడా అలాగే చేస్తున్నారని మండిప డ్డారు. మా ఇళ్లలోకి వచ్చి మా దుస్థితిని ఎందుకు చూడలేదని ప్రశ్నించారు. ఇదే క్రమంలో ఆయన వారి కాలనీలోకి ప్రవేశించ బోగా కాలనీవాసులు అడ్డుకున్నారు. దీంతో కారు దిగిన మంత్రి పొంగులేటి.. వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అధికారులతో సత్వ రమే సర్వే పక్రియను పూర్తి చేయిస్తామని, సర్టి ఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని అన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్నబియ్యం అందిస్తా మని హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులకు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినప్ప టికీ మంత్రి మాటలను విశ్వసించని బాధి తులు.. తమకు న్యాయం జరిగే వరకు కారును కదలనివ్వబోమని భీష్మించారు. పరి స్థితిని గమనించిన పొంగులేటి.. కాలనీలో పర్యటించకుండానే వెనుదిరిగారు. అనంతరం ఆయన కాన్వాయ్ తీర్థాల వైపు వెళ్లిపోయింది.

మా కాలనీకి రావొద్దు..

వరదలతో నిరాశ్రయులమైన తమకు కనీసం సహాయక చర్యలు చేపట్టకపోవడంపై ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధి లోని హనుమాన్‌నగర్, ముస్లిం కాలనీకి చెందిన బాధితులు అధికారులను బుధ వారం అడ్డుకున్నారు. కాలనీకి మున్సిపల్ కమిషనర్‌తోపాటు తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ వీపీ గౌతమ్ వస్తున్నారని తెలుసుకున్న వరద బాధితులు వారిని నిలదీశారు. 'మీరు మా కాలనీకి రావొద్దు.. గో బ్యాక్' అంటూ నినా దాలు చేశారు. నాలుగు రోజులుగా పట్టించు కోకుండా ఇప్పుడు వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. దీంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి పోయారు. దీంతో అక్కడికి చేరుకున్న బాధి తులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీఆర్ ఎస్ నాయకుడు మొండితోక జయాకర్, సీపీఐ నాయకుడు బెజవాడ రవిబాబు వరద బాధితులను శాంతింపజేశారు. అధికారు లతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తా మని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు ఆందోళన విరమించారు.

పాలమూరు ప్రాజెక్టు పరిధిలోని వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్‌లో ముంపునకు గురైన పంప్‌హౌస్‌ను త్వరగా పునరుద్ధరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదే శించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నీటమునిగిన వట్టెం పంప్‌హౌస్‌ను ఆయన పరిశీలించారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ప్రాజెక్టుల సలహాదారు పెంటా రెడ్డి, ఈఎన్‌సీ అనిల్‌కుమారన్, సీఈ వెంకటకృష్ణ ఉన్నారు. -నాగర్‌కర్నూల్/కోడేరు